క్లుప్తంగా

వినతిపత్రం అందజేత



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పాతమంచిర్యాల: నస్పూర్‌లో చాకలి ఐలమ్మ స్మారక భవనం నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావుకు తెలంగాణ రజక సమితి నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తంగెళ్లపల్లి బాపు, నాయకులు ఎనగందుల తిరుపతి, తంగళ్లపల్లి లింగయ్య, గన్యారం సురేష్, నేదునూరి మహేష్, నగురం సమ్మయ్య, రవి, యూత్ నాయకులు పాల్గొన్నారు.

'విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి'

మంచిర్యాలఅర్బన్: ర్యాంకులు, ఫీజుల పేరుతో విద్యార్థులను బలిగొంటున్న కార్పొరేట్ కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని టీవీయూవీ ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల ఐబీ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో విద్యార్థుల బలవన్మరణానికి కారుకులైన బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టీవీయూవీ నాయకుడు శ్రీనివాస్, రాము, సంతోష్, వినీత్, వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

బెల్లంపల్లి: విద్యార్థుల బలవన్మరణాలకు కారణమవుతున్న వారిని కఠినంగా శిక్షించి, విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బెల్లంపల్లిలో ఏఐఎఫ్‌డీఎస్ ఆధ్వర్యంలో కార్పొరేట్ విద్యాసంస్థల దిష్టిబొమ్మను దహనం చేశారు.

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

కోటపల్లి: మండలంలోని వెలమపల్లిలో హనుమాన్ ఆలయంలో రెండు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గురువారం హనుమాన్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. రథయాత్ర నిర్వహించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాల శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు.

నియామకం



నియామక పత్రం అందుకుంటున్న ప్రవళిక

పాతమంచిర్యాల: మున్నూరు కాపు మహిళా సహకార పొదుపు పరపతి సంఘం లిమిటెడ్ డైరెక్టర్‌గా మంచిర్యాల పట్టణానికి చెందిన డాక్టర్ తోట ప్రవళికపటేల్ నియామకమైనట్లు ఆ సంస్థ చైర్‌పర్సన్ ఏటిగడ్డ అరుణపటేల్ తెలిపారు.

సాక్షి సినిమాలు



మంచిర్యాల	
శ్రీనివాస	: సార్
వెంకటేశ్వర	: ఆర్గానిక్ మామా హైబ్రిడ్ అల్లుడు
జెమిని సినిమా స్క్రీన్ 1	: బలగం/ఇన్‌కార్
జెమిని సినిమా స్క్రీన్ 2	: ఆర్గానిక్ మామా హైబ్రిడ్ అల్లుడు
లక్సెట్టిపేట	
మహానంద	: ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు
జన్నారం	
రాఘవేంద్ర	: ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు
చెన్నూర్	
శ్రీశ్రీనివాస	: కోనసీమ థగ్స్
బెల్లంపల్లి	
రామకృష్ణ	: ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు
బాలాజీ	: సార్
సీసీసీ	
దేవి	: వినరో భాగ్యము విష్ణుకథ
తిరుమల	: సార్

- మంచిర్యాలటౌన్



మందమర్రిరూరల్: సీఈఆర్ క్లబ్ వద్ద నిరసన



జైపూర్ బస్టాండ్ వద్ద రాస్తారోకో



రామకృష్ణాపూర్: రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

గ్యాస్ ధరల పెంపుపై నిరసన

బెల్లంపల్లి: గ్యాస్ ధర పెంపును వ్యతిరేకిస్తూ గురువారం బెల్లంపల్లిలో మహిళలు తీవ్ర నిరసన తెలిపారు. మున్సిపాలిటీలోని భూడిదగడ్డ బస్తీలో మహిళలు సామూహికంగా తరలివచ్చి ఖాళీ గ్యాస్ సిలిండర్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత మాట్లాడుతూ గ్యాస్ ధరను బీజేపీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు పెంచుతూ ప్రజలపై భారం మోపుతోందన్నారు. వెంటనే పెంచిన ధరను తగ్గించాలని, లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎలిగేటి సుజాత, రాజనాల కమల, మహిళలు పాల్గొన్నారు.



భీమారంలో జాతీయరహదారిపై రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

కోటపల్లి: పెంచిన గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ఎంపీపీ మంత్రి సురేఖా ఆధ్వర్యంలో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి వంటావార్పు చేసుకుని నిరసన తెలిపారు.

చెన్నూర్: కేంద్ర ప్రభుత్వం ఇష్టారాజ్యంగా గ్యాస్ ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డివిరుస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనరాంలాల్‌గిల్డా ఆరోపించారు. పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా బీఆర్‌ఎస్ నాయకులు అంబేడ్కర్ చౌరస్తా వద్ద ధర్నా చేశారు. రోడ్డుపై వంటలు చేసి నిరసన తెలిపారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ నవాజ్, మాజీ సర్పంచ్ కృష్ణ, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జైపూర్: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను నిరసిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్మూరి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గోదారి రమాదేవి, జెడ్పీటీసీ మేడి సునిత, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. మంచిర్యాల–నాగ్‌పూర్ జాతీయ రహదారి గద్దెరాగిడి వద్ద గురువారం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్, పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, యాకూబ్‌అలీ, జాడి శ్రీనివాస్, రామిడికుమార్ పాల్గొన్నారు.

భీమారం: వంటగ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచినందుకు నిరసనగా గురువారం మంచిర్యాల– చెన్నూరు జాతీయ రహదారిపై భీమారంలో బీఆర్‌ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు.

మందమర్రిరూరల్: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా మందమర్రి పట్టణంలోని సీఈఆర్ క్లబ్ వద్ద రోడ్డుపై గురువారం బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించి నిరసన తెలిపారు.



కోటపల్లి: రోడ్డుపై వంటావార్పు



బెల్లంపల్లి: మాట్లాడుతున్న చైర్‌పర్సన్ శ్వేత



చెన్నూర్ అంబేడ్కర్ చౌరస్తాలో...

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

తాండూర్: మండల కేంద్రంలోని సురభి మినీ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించగా దాతల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా అదనపు కలెక్టర్ మధుసూధన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. మండలంలోని ఆటో యూనియన్, లారీ, ట్రాక్టర్ యూనియన్లు, మీ సేవా, రేషన్‌డీలర్లు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు, మీడియా మిత్రులు, యువకులు 127మంది స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మధుసూధన్‌నాయక్ మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆరోగ్య వంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో శ్యామలాదేవి, జెడ్పీటీసీ సాలిగామ బానయ్య, ఎంపీటీసీ సిరంగి శంకర్, తహసీల్దార్ కవిత, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంఈవో ప్రభాకర్, ఎంపీవో సత్యనారాయణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎజాజుద్దిన్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, పభుత్వ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువకుడిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు

పట్టణ అభివృద్ధికి కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ సంతోష్
- మున్సిపల్ బడ్జెట్‌కు ఆమోదం

మంచిర్యాలటౌన్: మంచిర్యాల మున్సిపల్ ఆదాయం, ప్రభుత్వం నుంచి విడుదలయ్యే నిధులతో పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పెంట రాజయ్య అధ్యక్షతన 2023–24 వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. వివిధ మార్గాల ద్వారా రూ.55.38కోట్లు ఆదాయం రానుందని అంచనా వేశారు. గ్రీన్ బడ్జెట్‌కు రూ.3.71 కోట్లు, ఇంజినీరింగ్ పరిపాలనకు రూ.2.25కోట్లు, పట్టణ ప్రణాళిక, సౌకర్యాల కల్పనకు రూ.4.50కోట్లు, వేతనాలకు రూ.10.33, పారిశుధ్యం నిర్వహణకు రూ.4.02 కోట్లు, విద్యుత్ చార్జీలకు రూ.2.82 కోట్లు వ్యయం చేయనున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ చేపట్టిన అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని చెప్పారు. మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, జిల్లా అదనపు కలెక్టర్ బి.రాహుల్, ట్రెయినీ కలెక్టర్ గౌతమి, మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేశ్‌గౌడ్, కమిషనర్ గద్దె రాజు, మున్సిపల్ అకౌంట్స్ ఆఫీసర్ అనిత, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే దివాకర్‌రావు, చైర్మన్ రాజయ్య

రుణాల రికవరీలో వేగం పెంచాలి

కోటపల్లి: మహిళా సమాఖ్యా రుణాల రికవరీలో వేగం పెంచాలని వందశాతం వసూలుకు కృషి చేయాలని ఏపీడీ శ్రీనివాస్, ఎంపీపీ మంత్రి సురేఖా సూచించారు. మండల సమాఖ్యా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రుణాల రికవరి, వివిధ రకాల సబ్సిడీ లోన్లు, గిర్నిల ఏర్పాటుకు లోన్లు, పశువుల పెంపకం పెట్టుకుని ఉపాధి కల్పించుట వంటి అంశాలపై వీవోలు, సీఏలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఎం రాజన్న, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

లక్సెట్టిపేట: బెల్లంపల్లి పట్టణంలో మార్చి 5న కవి, రచయిత గూడ అంజన్న యాదిలో సీపీఐ ప్రజాసంఘం, తెలంగాణ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మండల కార్యదర్శి మేదరి దేవవరం కోరారు. ఈ సందర్భంగా లక్సెట్టిపేటలోని మార్కెట్‌యార్డ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోస్టర్లను ఆవిష్కరించారు. మేధావులు, కవులు, కళాకారులు, రచయితలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

పాతమంచిర్యాల: గూడ అంజన్న స్మారక మహాసభ పోస్టర్ గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి ఖలీందర్ అలీఖాన్, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, దేవి పోచన్న, బియ్యాల రాజేశం, మండల యాదగిరి, గాజుల రవికుమార్, సారయ్య, నర్సయ్య, సరస్వతి పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): గూడ అంజన్న యాదిలో నిర్వహించే మహాసభ ప్రచార పోస్టర్‌ను మండలంలోని నంనూర్‌లో గురువారం ఆవిష్కరించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మండల కార్యదర్శి దేవి పోచన్న, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు, నాయకులు పాల్గొన్నారు.

పురప్రజలకు డిమాండ్ నోటీసులపై అవగాహన

బెల్లంపల్లి: మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో గురువారం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య విస్తృతంగా పర్యటించారు. 16, 20, 21, 22వార్డుల్లో పర్యటించి ఇళ్ల పట్టాల కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జారీ చేస్తున్న డిమాండ్ నోటీసుల గురించి స్థానికులకు ఎమ్మెల్యే చిన్నయ్య అవగాహన కల్పించారు. ప్రభుత్వ, సింగరేణి లీజు భూమిలో ఇళ్లు కట్టుకున్న పేదలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 100గజాల కన్న అధికంగా భూమి ఉన్నట్‌లెతై రుసుము చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. జీవో నెంబర్ 76కింద ఇళ్ల పట్టాలు ఇస్తున్నట్లు, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ సుదర్శన్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎలిగేటి సుజాత, రమేష్, కమల, అశోక్ గౌడ్, బీఆర్‌ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి విజయ్, నాయకులు పాల్గొన్నారు.



ఇళ్ల పట్టాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే

అభివృద్ధి పనులకు భూమిపూజ

బెల్లంపల్లి: బెల్లంపల్లి మండలం లంబాడి తండాలో గురువారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య భూమిపూజ చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్ రాయమల్లు, ఎంపీటీసీలు శకుంతల, సుభాష్‌రావు, ఎంపీడీవో రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో బంద్ పాక్షికం



దుకాణాలు మూసి వేయిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

బెల్లంపల్లి: దండేపల్లి మండలం గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా కడెం ప్రాజెక్టు ఆయకట్టు రైతుల పంట పొలాలకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బంద్ పిలుపు బెల్లంపల్లిలో పాక్షికంగా జరిగింది. బంద్‌ను పురస్కరించుకుని బెల్లంపల్లి బజారు ఏరియా ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు దుకాణాలకు వెళ్లి మూసివేయించారు. రైతులకు మద్దతుగా షాపులను బంద్ పెట్టి సహకరించాలని కోరారు. బంద్ విజయవంతానికి కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల శ్రేణులు కృషి చేయగా, దుకాణాదారుల నుంచి మిశ్రమ స్పందన లభించింది. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు చిలుముల శంకర్, పట్టణ అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బండి ప్రభాకర్, డీసీసీ ఉపాధ్యక్షుడు టి.మల్లేష్, కౌన్సిలర్ గుజ్జ రవి, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'సర్వే పారదర్శకంగా చేపట్టలేదు'

రామకృష్ణాపూర్: డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు చేపట్టిన సర్వే పారదర్శకంగా లేదని సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్ ఆరోపించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపిక కోసం రూపొందించిన లిస్ట్‌లో చాలా మంది అర్హులైన వారి పేర్లు లేవన్నారు. నామమాత్రంగా సర్వే నిర్వహించడంతో పాటు కేవలం అధికార పార్టీ నాయకులు చెప్పిన వారి పేర్లనే జాబితాలో పొందుపర్చారని, ఇప్పటికైనా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరినీ అర్హులుగా ప్రకటించి డబుల బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు వనం సత్యం, నక్క వెంకటస్వామి, మిట్టపెల్లి పౌల్, దేవదాస్, రమేష్, మొండి తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్లు అర్హులకివ్వాలని వినతి

మందమర్రిరూరల్: అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని కోరుతూ వంచిత్ బహుజన్ అగాడి పార్టీ నాయకులు గురువారం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. మున్సిపల్ ఆఫీస్ వద్ద అంటించిన లిస్ట్‌లో చాలా మంది అనర్హుల పేర్లు ఉన్నాయని ఆరోపించారు. అలాగే 5శాతం దివ్యాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్, చెన్నూర్ నియోజకవర్గ కన్వీనర్ వేణుగోపాల్, శ్రీదేవి, రమణ ఉన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

చర్యలు తీసుకోవాలి



మంచిర్యాలక్రైం: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని మహబూబబాద్ జిల్లా పెద్దవంగర మండలంలో ధ్వంసం చేయడం బీఆర్‌ఎస్ నాయకుల గుండాయిజానికి నిదర్శనమని వైఎస్‌ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షుడు కాశీ సతీష్‌కుమార్ మండిపడ్డారు. స్థానిక వైఎస్‌ఆర్‌టీపీ జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ నాయకులు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు షేక్ అజీమొద్దిన్, కార్యదర్శి సతోష్, సేవాదళ్ అధ్యక్షుడు సాయికిశోర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కవిరాజ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తేజ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యేపై ఆరోపణలు సరికాదు'

దండేపల్లి: సాగునీటి విషయంలో ఎమ్మెల్యే దివాకర్‌రావుపై ఇతర పార్టీల నాయకులు చేస్తున్న ఆరోపణలు సరికాదని, బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పేర్కొన్నారు. దండేపల్లి సమీపంలోని కడెం కెనాల్ గట్టుపై గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కడెం ఆయకట్టు కింద సాగునీటి సమస్యను గుర్తించిన దివాకర్‌రావు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, శ్రీరాంసాగర్, సదర్‌మాట్ నుంచి కడెంకు నీళ్లు తెప్పించారని గుర్తుచేశారు. గూడెం ఎత్తిపోతల విషయంలో అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, మరమ్మతులకు గురైతే వెంటవెంటనే చేపిస్తున్నట్లు తెలిపారు. నిరంతరం రైతుల కోసం శ్రమించే దివాకర్‌రావుపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగయ్య, ఎంపీపీ శ్రీనివాస్, రైతుసమితి జిల్లా అధ్యక్షుడు గురువయ్య, పీఏసీఎస్ చైర్మన్లు లింగన్న, సురేష్, వైస్‌ఎంపీపీ అనిల్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, వెంకటేష్ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

'మోదీ పాలనలో దేశం అభివృద్ధి'

మంచిర్యాలటౌన్: కేంద్రంలో మోదీ పాలన వచ్చినప్పటి నుంచి దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది, అద్భుతమైన విజయాన్ని సాధిస్తుందని, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పాలనలో అవినీతి పెరిగిపోయిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముల్కల మల్లారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని 16వ వార్డులో ప్రజాగోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా ప్రజలతో ఆత్మీయ సమ్మేళనాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు గోనె శ్యాంసుందర్‌రావు, మున్నారాజా సిసోడియా, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు ప్రదీప్‌చంద్ర, లింగన్నపేట విజయ్‌కుమార్, దాస్య నాయక్, కలువల సత్యనారాయణ, గిరిదారి లాల్, రాంచంద్రం, రజని, ప్రశాంతి పాల్గొన్నారు.

ఘనంగా వీర బ్రహ్మేంద్రస్వామి కల్యాణం

మంచిర్యాలఅర్బన్: స్థానిక పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ 23వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముఖేష్‌గౌడ్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాంప్రకాశ్, రాష్ట్ర కార్యదర్శి పురుషోత్తం, సమన్వయకర్త రాజన్న, ఆలయ అర్చకులు వెంకటేశ్వరచార్యులు, వేణుగోపాలచారి, జ్యోతి, రమణచార్యులు, రమణయ్య పాల్గొన్నారు.



సంక్షిప్త వార్తలు

కంటి వెలుగు ద్వారా పేదలకు మేలు

భీమారం: కంటివెలుగు కార్యక్రమం ద్వారా ఆసుపత్రులకు వెళ్లలేని పేదలకు మేలు జరుగుతుందని వైద్యాధికారి శ్వేత పేర్కొన్నారు. మండలంలోని దాంపూర్‌లో గురువారం కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ భాస్కరెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ 18సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కేంద్రానికి వెళ్లి పరీక్షలు జరిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవేందర్‌తో పాటు వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీ షర్టులు అందజేత

మంచిర్యాలటౌన్: దుర్గం పోషం చారిటబుల్ ట్రస్టు చైర్మన్, నేతకాని మహర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేశ్ గురువారం పాత మంచిర్యాలలోని క్రికెట్ క్రీడాకారులకు రూ.10వేల విలువ గల టీషర్టులను అందజేశారు.

బీజేపీ శ్రేణుల సంబురాలు

బెల్లంపల్లి: త్రిపుర, నాగాలాండ్ రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించడాన్ని పురస్కరించుకుని గురువారం రాత్రి బెల్లంపల్లిలో ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబురాలు నిర్వహించారు.

వీధిదీపాలు ఏర్పాటు చేయండి

మందమర్రిరూరల్: పట్టణంలోని ఆరో వార్డు ఊరు రామకృష్ణాపూర్‌కు వెళ్లే రోడ్డు మరమ్మతు చేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమిషనర్ గద్దె రాజుకు టీడీపీ నాయకులు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జక్కుల సమ్మయ్య, షరీఫా గౌరమ్మ, సత్తెమ్మ, లక్ష్మీనరసింహ ఉన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

భీమిని: మండలంలోని పెద్దపేటలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని గురువారం తహసీల్దార్ లక్ష్మీరాజం తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం క్రీడా ప్రాంగణం కోసం స్థల సేకరణ చేపట్టారు. ఆయన వెంట ఎంపీడీవో సబ్దార్ అలీ, ఆర్ఐ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

పట్టణ అధ్యక్షుడిగా భాస్కర్

పాతమంచిర్యాల: తెలంగాణ బీసీ జాగృతి పట్టణ అధ్యక్షుడిగా మంచిర్యాల పట్టణానికి చెందిన వైద్య భాస్కర్‌ను ఎన్నుకున్నట్లు తెలంగాణ బీసీ జాగృతి జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నియామక ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొన్నారు.